batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట


31 ఆగస్టు 2026
సోమవారం

## ఈఎంఐలు చెల్లించడం లేదని ఇంటిని సీజ్ చేసిన ప్రైవేట్ ఫైనాన్స్

బాన్సువాడ బతుకమ్మ : అప్పుల భారం, ఈఎంఐలు చెల్లించలేక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన కామారెడ్డి జిల్లా నస్రులాబాద్ మండలం బస్వాయిపల్లిలో చోటుచేసు కుంది. గ్రామానికి చెందిన విఠల్ (28)ఇంటి నిర్మాణం కోసం రెండు ఫైనాన్స్ కంపెనీల్లో రుణాలు తీసుకున్నాడు.

02

మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య




# ఇందూర్ గడ్డపై రాజకీయ పునరేకీకరణ






- టిఆర్ ఎస్ ప్రధాన ఎజెండా అయిన పాంచజన్యంతో ప్రజల్లోకి రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా కల్వకుంట్ల కవిత అడుగులు
- రేపు నిజామాబాద్ వేదికగా పాంచజన్య సంకల్ప సభ
- తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు తర్వాత మొదటిసారి సొంతగడ్డపైకి కవిత

నిజామాబాద్ , బతుకమ్మ: తెలంగాణ రక్షణ సేన రాజకీయ పార్టీగా అవతరించిన తరువాత ఇందూర్ వేదికగా రాజకీయ పునరేకికరణకు అపార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత అడుగులు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో బతుకమ్మతో ఉరురా సంబరాలతో తెలంగాణ జాగ్రుతి ద్వార ప్రజల్లోకి వేల్లిన కవిత, టిఆర్ఎస్ పార్టి స్థాపనతో తనకు రాజకీయ జన్మనిచ్చిన నిజామాబాద్ నుంచి మరోసారి లక్ ను పరిక్షించుకుంటున్నారు. సోమవారం నిజామాబాద్ కలెక్టరేట్ గ్రౌండ్ లో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభ నుంచి సమర శంఖం పూరించబోతున్నారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా కవిత పావులు కదుపుతున్నారు. తెలంగాణ రాష్టం ఎర్పడిన తరువాత ఉమ్మడి జిల్లా నుంచి రాజకీయ శాసించిన విషయం తెలిసిందే.



02




02

## బాన్సువాడలో బీఆర్ఎస్ సమరభేరి..

కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం...

ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి...

కార్యకర్తలు భయపడొద్దు.. ఐక్యంగా పోరాడండి...

బాన్సువాడలో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరాలి...

మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్..

బాన్సువాడ బతుకమ్మ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

## కొత్తపల్లిలో భారీ చోరి



02

50 తులాల బంగారం చోరి



మాక్లూర్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా మాక్లుర్ మండలంలో కొత్తపల్లి గ్రామంలో భారీ చోరి జరిగింది. ఈ సంఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గ్రామ రేషన్ డీలర్ అయిన వేములపల్లి శ్రీను గత నాలుగు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లాడు.

## పిఆర్ టీయూ జిల్లా అధ్యక్షులుగా అంబెల్లి శంకర్



02

హోరా హోరిగా పిఆర్‌టియూ ఎన్నికలు అధ్యక్ష పదవి ఫలితల్లో ఉత్కంటా..

గంగా కిషన్

నిజామాబాద్, బతుకమ్మ :నిజామాబాద్ జిల్లా ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు గా అంబెల్లి శంకర్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన పిఆర్ టీయూ జిల్లా కమిటీ ఎన్నకల్లో శంకర్, మాజీ జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి మోహన్ రెడ్డి పై ఘన విజయం సాధించారు.



అంబెల్లి శంకర్

## 44 ఏళ్ల వయసులో 42.19 కి.మీ. ఫుల్ మారథాన్

నేటి యువతకు ట్రాన్స్కో విజిలెన్స్ ఎస్ఐ సుధాకర్ స్ఫూర్తి

నిజామాబాద్, బతుకమ్మ :నిజామాబాద్ విజిలెన్స్ విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ దాస (44) ఆదివారం నిర్వహించిన ఎన్ ఎండీసీ రన్ లో పాల్గొని 42.19 కిలోమీటర్ల ఫుల్ మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.

04



# ఇందూరు గడ్డపై రాజకీయ పునరేకీకరణ





అనాడు తెలంగాణ రాష్ట్ర సమితి తరుపున 2014లో ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 9 అసెంబ్లీ, రెండు లోక్ సభ నియోజకవర్గాల్లో సీనియర్ నాయకులను మట్టి కరిపించడంలో కవిత వ్యూహ రచన ఎంతో ఉంది. తాను నిజామాబాద్ నుంచి లోక్ సభకు ఎన్నికవగా జహీరాబాద్ లోక్ సభ స్థానంలో కొత్త అభ్యర్థిని గెలిపించారు. తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో గెలిచిన తొమ్మిది మందిలో నలుగురు అది వరకే ఎమ్మెల్యేలుగా గెలవగా ఐదుగురు మొదటి విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టారు. సీనియర్, జూనియర్ నాయకులతో పాటు పార్టీ శ్రేణులను తెలంగాణవాదులను ఏకం చేసి అన్ని స్థానాల్లో పార్టీ విజయం సాధించడంలో కవిత క్రియాశీలంగా పని చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిజామాబాద్ ఎమ్మెల్యే పదవికి ఎండల లక్ష్మీనారాయణ రాజీనామా చేసి తిరిగి ఎన్నికలకు దిగితే కలిపి బలపం కట్టుకొని ప్రతి ఇంటికి తిరిగి సీనియర్ నాయకుడు డీఎస్ పై విజయం సాధించడంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ జాగృతి సంస్థ ద్వారా బతుకమ్మ ప్రశస్తిని విశ్వవ్యాప్తం




చేసిన కవిత రెండు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 25న తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఖిల్లా రామాలయంలో ప్రత్యేక పూజలు చేసి తాను ఏర్పాటు





చేయబోయే రాజకీయ పార్టీకి శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులు తీసుకున్న కవిత కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత సోమవారం మొదటిసారిగా ఇందూరు గడ్డపై అడుగు పెడుతున్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రధాన ఎజెండా అయిన పాంచజన్యం ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ఈ సభ ఏర్పాటు చేశారు.

# బాన్సువాడలో బీఆర్ఎస్ సమరభేరి..





బాన్సువాడలో నిర్వహించిన సమారంభేరి సన్నాహక సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రత్యర్థులు తనపై చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, చనిపోయే వాళ్లను బ్రతికిస్తా.. చంపడం నా సంస్కృతి కాదు అని అన్నారు. వర్ని, కోటగిరిలో చోటుచేసుకున్న ఘటనల విషయంలో తనపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బాన్సువాడ అభివృద్ధిపై మాట్లాడిన బాజిరెడ్డి.. తన హయాంలోనే బాన్సువాడ--నిజామాబాద్ డబుల్ రోడ్డు, నిజాంసాగర్ కెనాల్ లైనింగ్ తదితర అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే వాటితో పనులు పూర్తి చేసి, ప్రస్తుతం వాటి ఘనతను కాంగ్రెస్ నాయకులు తమ ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు. దమ్ముంటే నిధులు తీసుకురండి.. అభివృద్ధి చేసి చూపించండి అంటూ సవాల్ విసిరారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎలాంటి బెదిరింపులకు భయపడవద్దని ఆయన సూచించారు. ప్రజలు ఇచ్చిన అధికారంతో బాన్సువాడలో బీఆర్ఎస్ జెండా మళ్లీ ఎగరాలని ఆకాంక్షించారు. కార్యకర్తలు ఐక్యంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

### సెప్టెంబర్ 1 నుంచి వరుస నిరసనలు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వరుస నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బాజిరెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. అనంతరం,సెప్టెంబర్ 2 నుంచి వివిధ అంశాలపై నిరసనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు,సెప్టెంబర్ 2న నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారెంటీల వైఫల్యంపై ధర్నాలు, ఇంటింటికీ 'బాకీ కార్డుల' పంపిణీ చేపట్టనున్నారు,సెప్టెంబర్ 3న రైతు సమస్యలు, సాగునీరు, విద్యుత్, వ్యవసాయ రంగ సమస్యలపై రైతు సదస్సులు, దీక్షలు నిర్వహించనున్నారు,సెప్టెంబర్ 4న మహిళలకు ఇచ్చిన హామీల అమలుపై మహిళా గర్జన, వంటావార్పు కార్యక్రమాలు,సెప్టెంబర్ 5న ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ కోసం విద్యార్థి, యువజన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు,సెప్టెంబర్ 6న ప్రత్యేక సదస్సులు, నిరసన ర్యాలీలు,సెప్టెంబర్ 7న ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాల సమర్పణ,సెప్టెంబర్ 8న జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు,అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాల అందజేత వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోరీల్ శ్రీనివాస్, అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ కోటగిరి శ్రీనివాస్, కిషన్, జుబేర్, బీర్కూర్ సర్పంచ్ ధర్మతేజ, చందూర్ సర్పంచ్ మాధవరెడ్డి, సాయిబాబా, మాజీ కౌన్సిలర్ బాడీ శ్రీను,మోచి గణేష్,శివసూరి, కౌన్సిలర్లు ఫిరోజ్ ఖాన్, ఖలీల్, మాక్బూల్ , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో భారీ చోరి

గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 50 తులాల బంగారాన్ని చోరీ చేశారు. అయితే బంగారం దొంగతనం చేసిన వ్యక్తులు నగదును పట్టుచీరలను వదిలి వెళ్లడం విశేషం. ఆదివారం ఉదయం రేషన్ డీలర్ ఇళ్ళు, తాళాలు తెరిచి ఉండడాన్ని గమనించిన స్థానికులు అతనికి సమాచారం అందించడంతో హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలు దేరినట్లు తెలిసింది. ఈ మేరకు బాధితులు మాక్లూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా షాక్ కు గురయ్యారు. అగంతకులు చోరి తర్వాత ఆనవాళ్లు దొరకకుండా ఉండేందుకు గాను పోలీసు డాగ్ కనిపెట్టకుండా ఉండేందుకు గాను మొత్తం ఇల్లంతా కారంపొడిని చల్లినట్లు గుర్తించారు. దాదాపు 75 లక్షల విలువైన బంగారం చోరి కావడంతో పోలీసులు కేసు దర్యాప్తును సవాల్ గా తీసుకున్నారు.

## ఈఎంఐలు చెల్లించడం లేదని ఇంటిని సీజ్ చేసిన ప్రైవేట్ ఫైనాన్స్

రుణాలకు సంబంధించిన ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోవడంతో ఈ నెల 22న ఓ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు ఇంటిని సీజ్ చేశారు. దాంతో ఇంటిని ఖాళీ చేసి సమీపంలో తల్లిగారింట్లో ఉంటున్నాడు. కూలీ పనులు చేసుకునే విఠల్ ఈఎంఐలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ సంస్థలు ఇంటిని సీజ్ చేయడాన్ని అవమానంగా భావించాడు. ఈ నెల 22న పొలానికి వెళ్తున్నానని ఇంటికి తిరిగిరాలేదు. ఆదివారం ఉదయం స్థానికంగా పొలం వద్ద వెతికినా కనిపించకపోవడంతో ఫోన్ చేస్తే రింగ్ టోన్ సీజ్ చేసిన ఇంటి నుంచే వస్తుండడంతో అక్కడికి వెళ్లి చూడగా సీలింగ్ కు విఠల్ ఉరి వేసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది. బాధితుడి భార్య అనురాధా ఫిర్యాదు చేయడంతో నస్రుల్లాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పిఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు గా అంబెల్లి శంకర్

ఆదివారం జిల్లా కమిటీ జనరల్ బాడీ సమావేశం నగరం లోని అంబేద్కర్ భవన్ లో జరిగింది. రాష్ట్ర బాధ్యులు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో ఎన్నికలు జరిగాయి. 366 ఓట్లకు గాను 359 ఓట్లు పోల్ అయ్యాయి.కార్యవర్గం ఎన్నికల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, అసోసిఎట్ అధ్యక్షులు, ఉపాధ్యక్ష, జాయింట్ సెక్రటరీ పదవులు కు ఎన్నికలు జరిగాయి. ప్రధాన కార్యదర్శి పదవికి ప్రస్తుత జనరల్ సెక్రటరీ గంగోనె గంగా కిషన్, మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ గౌడ్, మోహన్ లు పోటీ పడ్డారు. కానీ ముక్కోనపు పోటీలో ప్రధాన కార్యదర్శి గా గంగా కిషన్ రెండోసారి ఎన్నికయ్యారు.. అధ్యక్ష పదవి కోసం మోహన్ రెడ్డి, శంకర్ ల మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ జరిగింది, ఓపిఎస్ వర్సెస్ సిపియస్ మధ్య జరిగిన పోటీలో ఫలితల్లో తీవ్ర ఉత్కంటా నెలకొంది. శంకర్ కు 184 ఓట్లు రాగ, మోహన్ రెడ్డి కి 172 ఓట్లు వచ్చాయి. చివరకు 12 ఓట్ల తేడాతో శంకర్ గెలుపొందారు. గత కొన్ని రోజులుగా జరిగిన పి ఆర్ టీ యూ ఎన్నికల ప్రచారం మాదిరిగానే ఫలితాలు వచ్చాయి. మోహన్ రెడ్డి ఇదివరకు ప్రధాన కార్యదర్శి గా ఒకసారి, ఆధ్యక్షులుగా రెండు సార్లు గెలిచినా తోలి సారి అధ్యక్షులు గా పోటీ చేసిన శంకర్ చేతిలో ఓటమి పాలు కావడం సర్వత్ర చర్చానీయంశశీగా మారింది. ఎన్నికైన నూతన జిల్లా కార్యవర్గం చేత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

# అభివృద్ధి పనులకు రూ.99.60 లక్షల నిధులు

### ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

నిజామాబాద్ రూరల్, బతుకమ్మ :నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని జక్రాన్‌పల్లి, నిజామాబాద్ రూరల్, మోపాల్, ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి మొత్తం రూ.99.60 లక్షల విలువైన ప్రొసీడింగ్స్ పత్రాలను సంబంధిత గ్రామాల ప్రతినిధులకు అందజేశారు. ప్రజల అవసరాలను నేరుగా గుర్తించి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సామాజిక సంఘ భవనాలు, ఆలయాలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, బోర్‌వెల్లు, పబ్లిక్ టాయిలెట్లు తదితర పనులకు నిధులు మంజూరు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

### జక్రాన్‌పల్లి మండలం....

మునిపల్లి గ్రామంలో పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, నారాయణపేట్‌లో బీసీ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, హైమాస్ లైట్ల ఏర్పాటుకు రూ.1.50 లక్షలు, తొర్లికొండలో మాదిగ సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, పడకల్‌లో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు, మాదిగ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించారు.

### నిజామాబాద్ రూరల్ మండలం...

కేశాపూర్‌లో రెడ్డి ఫంక్షన్ హాల్ ఫ్లోరింగ్ నిర్మాణానికి రూ.5 లక్షలు, జలాల్పూర్‌లో మహిళా భవనం మరమ్మతులకు రూ.1.50 లక్షలు, సీసీ డ్రైన్ స్లాబ్ నిర్మాణానికి రూ.1.50 లక్షలు మంజూరు చేశారు.

### మోపాల్ మండలం...

కులాస్‌పూర్‌లో మాదిగ సంఘ భవనానికి రూ.3 లక్షలు, మాల సంఘ భవనం మిగిలిన పనులకు రూ.3 లక్షలు, కాస్బాగ్ (టి) జగదాంబ ఆలయంలో అభివృద్ధి పనులకు రూ.3 లక్షలు, కంజర్‌లో పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, మాల సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షలు, మోపాల్‌లో చాకలి సంఘ భవనం ప్రహరీ నిర్మాణానికి రూ.3 లక్షలు కేటాయించారు.

### ధర్పల్లి మండలం....

మొబిన్ సాబ్ ( టీ) గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువు తాండాలో జగదాంబ మాత ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.2.50 లక్షలు, కేశారంలో గంగపుత్ర





సంఘ భవనం మిగిలిన పనులకు రూ.4 లక్షలు, బెలియా (టి) తండాలో సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.5 లక్షలు, రామడుగు గ్రామ పంచాయతీ వద్ద, శివాలయం వద్ద పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి రూ.2.50 లక్షల చొప్పున రూ.5 లక్షలు, నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో సంఘ భవన షెడ్‌కు రూ.3 లక్షలు మంజూరు చేశారు.
దుబ్బాక గ్రామంలో గంగపుత్ర, ఎస్సీ సంఘ భవనాలకు రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షలు కేటాయించారు.

### ఇందల్వాయి మండలం...

గన్నారంలో సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.5 లక్షలు, గంగపుత్ర సంఘం వద్ద బోర్‌వెల్‌కు రూ.1.20 లక్షలు, రజక సంఘం భవనం వద్ద బోర్‌వెల్‌కు రూ.1.20 లక్షలు, సిర్నాపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.5 లక్షలు, రామ్‌సాగర్ తండాలో బోర్‌వెల్ ఏర్పాటుకు రూ.1.20 లక్షలు మంజూరు చేశారు.

### అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్న ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు కేటాయిస్తున్నారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. సామాజిక సంఘ భవనాలతో పాటు ఆలయాలు, తండాలు, గ్రామీణ మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయడం ద్వారా అన్ని వర్గాల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధి తన ప్రాధాన్యత అని ఎమ్మెల్యే స్పష్టం చేస్తున్నారని వారు తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకురావడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారని నాయకులు పేర్కొన్నారు.
అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించడంతో పాటు వాటి అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు.

## ధన్వంతరి ఆరాధనోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : రాఘవేంద్ర స్వామి మఠం అభివృద్ధికి తన వంతు తోడ్పాటున అందిస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి మఠంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ధన్వంతరి ఆరాధన ఉత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాదుల వారి కరకముల చేత ధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించాలని గుర్తు చేశారు దేశంలోనే రెండో ధన్వంతరి ఆలయం కావడం ఇందూరు ప్రజల అదృష్టం అన్నారు. ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడం అభినందనీయ మన్నారు. నూతన ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు పవన్ ముందడ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధ రామేశ్వర్ నగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నార్సింహపేట లింగం ఎన్నిక



బతుకమ్మ భిక్కనూర్: భిక్కనూర్ మండలం సిద్ధ రామేశ్వర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక ఘనంగా జరిగింది. నూతన అధ్యక్షుడిగా నార్సింహపేట లింగం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నార్సింహపేట లింగం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, సాయి రెడ్డి, గంధంనగేష్, నర్సింలు, శ్రావణ్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

# ఐఏఎస్ మహిళా అధికారి దివ్యా మిట్టల్ రాజీనామా



వెబ్ డెస్క్, బతుకమ్మ : ఉత్తరప్రదేశ్ లో ఐఏఎస్ మహిళా అధికారి దివ్య మిట్టల్ రాజీనామా చేసింది. కలెక్టర్ గా దియోరా, మీర్జాపూర్, సంత్ కబీర్ నగర్ జిల్లాలో పనిచేసింది. ఐఐటి, ఐఏఎం విద్యావంతురాలు అయిన దివ్య లండన్ లో ఓ కంపెనీలో ఉన్నత ఉద్యోగం చేస్తూ ఐఏఎస్ కు సెలెక్ట్ అయి ఉత్తరప్రదేశ్ క్యాడర్ కు వచ్చింది. ప్రస్తుతం రాజీనామా చేసే సమయానికి రెవెన్యూ స్పెషల్ సెక్రటరీగా పని చేస్తుంది. ఆమె తన రాజీనామాకు కారణాలను వివరించింది. వ్యక్తిగతంగా తన ఐఏఎస్ కోరికను నెరవేర్చు కున్నానని, అలాగే వ్యక్తిగతంగా విధి నిర్వహణలో ఎలా పని చేయాలన్న తన మనస్సాక్షి ప్రకారం పని చేశానని, ఎలాంటి తప్పులు లేకుండా తన విధి నిర్వహణ కొనసాగించానని, వ్యక్తిగతంగా తన ఆశలు ఆశయాలను నెరవేర్చుకున్నా నని చెప్పింది. వాస్తవానికి ఆమె పనిచేసిన జిల్లాల్లో కలెక్టర్ గా ఆమెకు మంచి పేరు ఉంది. అయితే తను పుట్టిన, తనను పెంచిన నేల రుణం తీర్చుకోవాలనిపించిందని, తన అధికార హోదా, అధికారం నుంచి తాను చేయగలిగింది చాలా కొద్ది మాత్రమేనని గ్రహించానని అందువల్ల కొన్ని బంధనాలలో ఉన్న ఉద్యోగాన్ని వదులుకొని బయటకు వచ్చేసానని చెప్పింది. అసాధ్యం అన్నది నిజం కాదని అది ఒక అభిప్రాయం మాత్రమే అన్న సూత్రాన్ని నమ్ముకున్న దాన్నని ఆమె తెలిపింది. అందుకే మాతృభూమి రుణం తీర్చుకునేందుకు ఐఏఎస్ బంధనాలను తెంచుకుని బయటకు వచ్చేసానని, స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేసుకుంటానని చెప్పింది. అయితే ఆమె రాజీనామా తర్వాత మరో ప్రచారం కూడా జరుగుతుంది. రాబోయే ఎన్నికల్లో ఒక పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతుందని కూడా చెప్తున్నారు. ఏదేమైనా 13 ఏళ్ల ఐఏఎస్ సర్వీస్ లో ఒక ఆకర్షణీయమైన, ఒక హోదా కలిగిన ఐఏఎస్ ఉద్యోగం వదిలి బయటకు వచ్చేసింది. ప్రజా సేవ కోసం అంటూ.. ఏం జరుగుతుందో చూడాలి..?

# సిరిసిల్ల జిల్లాలో మోగిన రైలు కూత

## బస్వాపూర్ వరకు విజయవంతంగా ట్రయల్ రన్!





సిరిసిల్ల , బతుకమ్మ : కొత్తపల్లి-మనోహరాబాద్ నూతన రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా జిల్లా సరిహద్దులోని తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన రైల్వే ట్రయల్ రన్ విజయవంతమైంది. తొలిసారిగా జిల్లా సరిహద్దు ప్రాంతంలోకి రైలు వచ్చి కూత పెట్టడంతో స్థానిక ప్రజలు,రైతులు ఆనందంలో మునిగిపోయారు. సిద్దిపేట మార్గం నుంచి బస్వాపూర్ స్టేషన్ వరకు రైల్వే అధికారులు ఇంజిన్‌ను నడిపి పట్టాలు, సిగ్నలింగ్ వ్యవస్థ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దశాబ్దాలుగా రైలు సౌకర్యం కోసం నిరీక్షిస్తున్న గిరిజన, గ్రామీణ ప్రాంత ప్రజలు రైలు రాకను చూసి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ మార్గం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సిరిసిల్లలోని చేనేత,జౌళి ఉత్పత్తుల రవాణాకు కొత్త ఊపిరి అందడమే కాకుండా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు రవాణా కష్టాలు తప్పనున్నాయి. త్వరలోనే సిరిసిల్ల పట్టణ శివారు వరకు పనులు పూర్తి చేసి ప్రయాణికుల రైళ్లను అందుబాటులోకి తెస్తామని అధికారులు తెలిపారు.

# యానంపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకరు మృతి



ఇందల్వాయి, బతుకమ్మ : డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని యానంపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. మృతుడు మెంట్ రాజ్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. యానం పల్లి గ్రామానికి చెందిన నవీన్ కుటుంబంతో సహా కలిసి ద్విచక్ర వాహనంపై డిచ్ పల్లి వైపు వెళ్తుండగా అదే సమయంలో మరొకరు రామడుగు నుండి డిచ్ పల్లి వైపు వెళ్తుండగా ఒకేసారి మూడు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. దీంతో మెంట్రాజ్ పల్లికి చెందిన నవీన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు డిచ్ పల్లి ఎస్సై మహమ్మద్ ఆరీఫ్ తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్నిడిచ్ పల్లి పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు

# 15 ఏళ్ల నిరీక్షణకు ముగింపు

## రేణుక నగర్-4లో రోడ్డు పనులకు శ్రీకారం

నిజామాబాద్ సిటి, బతుకమ్మ :నిజామాబాద్ నగరం లోని 27వ డివిజన్ పరిధిలోని రేణుక నగర్-4లో ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత 15 సంవత్సరాలుగా పలువురు ప్రజాప్రతినిధులు మారినా ఈ సమస్యకు పరిష్కారం లభించలేదు. ప్రజల మొరను పాలకులు, అధికారులు పట్టించుకోలేదు. వర్షాకాలం కాలనీ ప్రజల ఇబ్బందులు అన్ని ఇన్ని కావు. ఈ నేపథ్యంలో 27వ డివిజన్ కార్పొరేటర్ కల్వే అర్చన చిరంజీవి స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా రఘునాథ చెరువు నుంచి వచ్చే నీరు, వర్షపు నీటి తో రోడ్లు కనిపించకుండా పడే ఇబ్బందులకు చెక్ పెట్టారు. డివిజన్ అభివృద్ధి కి వచ్చిన నిధుల్లో సింహ భాగం ప్రజల కష్టాలను తీర్చేందుకు ఉపయోగిస్తున్నారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి, ఏమ్మెల్యే దనపాల్ సూర్య నారాయణ ల ఆదేశాలు మేరకు డివిజన్ లో రోడ్డు పనులు చేపట్టారు. "మాటలు కాదు... చేతల్లో అభివృద్ధి" అనే నినాదాన్ని నిజం చేస్తూ రేణుక నగర్-4లో రోడ్డు పనులు ప్రారంభం కావడం ఆనందంగా ఉందని స్థానికులు తెలిపారు. కార్పొరేటర్ కల్వే అర్చన చిరంజీవి కి వారు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాగే డివిజన్ అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు.



# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

## 10 తులాల బంగారు నగలు స్వాధీనం




నందిపేట్, బతుకమ్మ : నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిబ్రవరిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. సీసీ కెమెరాల నిఘా, పక్కా సమాచారంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు అంతర్రాష్ట్ర నేరస్థుడిగా పేర్కొంటున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని పర్భణి ప్రాంతానికి చెందిన షేక్ ఖయ్యూమ్ ఆలియాస్ రఫిక్ బేగ్ (23)?ను నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడిగా గుర్తించారు. నిందితుడిపై గతంలో మహారాష్ట్రలోని కొత్వాలీ పోలీస్ స్టేషన్, కర్ణాటకలోని బీదర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిపై గతం లో కూడా పలు కేసులు ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. పోలీసులకు పక్కా సమాచారం మేరకు దొంగిలించినా బంగారు ఆభరణాలు విక్రయించేందుకు నిందితుడు నిజామాబాద్ వైపు గా ప్రయాణిస్తున్నట్లు పోలీసులు గుర్తించి అప్రమత్తమైన ఆర్మూర్ రూరల్ సిఐ జాన్ రెడ్డి, ఎస్ఐ వినయ్ ఆధ్వర్యంలో నవీపేట్ రైల్వే స్టేషన్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా తాను దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నుంచి 10 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును చెందించిన పోలీస్ సిబ్బంది సిఐ జాన్ రెడ్డి, ఎస్ఐ వినయ్, హెడ్ కానిస్టేబుల్ నరేందర్, కానిస్టేబుల్ అనిల్, శ్రీనివాస్, మహిపాల్ లను ఉన్నతాధికారులు అభినధించారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత.

## సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ డా. మేనకా గురుస్వామి.



బాన్సువాడ బతుకమ్మ : రాజ్యాంగ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత,మన దేశ రాజ్యాంగం దాని పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రముఖ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది డా. మేనకా గురుస్వామి అన్నారు. ఎస్. జైపాల్ రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మంథన్ ఫౌండేషన్ సహకారంతో శనివారం ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఇండియన్ కాన్స్టిట్యూషన్ అండ్ ఇట్స్ ప్రొటెక్షన్ అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డా. మేనకా గురుస్వామి ప్రసంగించారు. నల్సార్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయం నుంచి ఎల్.ఎల్. బీ విద్యార్థి మొహమ్మద్ బుర్హానుద్దీన్, మొహమ్మద్ ఇర్ఫాన్, న్యాయవాదులు, విద్యార్థులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# క్రైమ్ పారామీటర్ల అమలులో రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు ప్రశంసా పత్రం



హైదరాబాద్, బతుకమ్మ : రాష్ట్రస్థాయిలో క్రైమ్ పారామీటర్ల అమలులో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్ల పనితీరును సమీక్షించిన అధికారులు, అత్యుత్తమ పనితీరు కనబరిచిన యూనిట్లను గుర్తించారు. ఈ క్రమంలో క్లస్టర్ -1లో హైదరాబాద్, క్లస్టర్ -2లో రామగుండం, క్లస్టర్ 3లో నల్గొండ, క్లస్టర్ 4లో సూర్యపేట్ పోలీస్ యూనిట్లు మొదటి స్థానాల్లో నిలిచాయి. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీఎస్పీ భాస్కర్ లకు ఆదివారం డీజీపీ సీవీ ఆనంద్ ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పోచారం చేయూత

సొంత నిధులతో రూ.లక్ష సాయం.

వెంకన్న కుటుంబానికి అండగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.



బాన్సువాడ బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా తగిలేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకన్న కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించారు. తన సొంత నిధుల నుంచి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని వెంకన్న కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పేదలు, బడుగు, బలహీన వర్గాలతో పాటు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజలకు అండగా నిలిచే ఇలాంటి నాయకుడు తమకు ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ
## కో-కన్వీనర్‌గా ప్రీతి జైన్



కామారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి పట్టణానికి చెందిన 44వ వార్డు కౌన్సిలర్ ప్రీతి జైన్ బీజేపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగ కో-కన్వీనర్‌గా నియమితులయ్యారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ రాజమౌళి గౌడ్ నూతన రాష్ట్ర కమిటీని అధికారికంగా ప్రకటించి, ఈ కీలక బాధ్యతలను ఆమెకు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రీతి జైన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులుకి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, సిద్ధాంత వ్యాప్తికి తనవంతు శ్రమశిక్షణతో నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మన సనాతన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, విశిష్ట ఆచారాలను నేటి యువతరానికి సమగ్రంగా వివరించడంలో పార్టీ పెద్దల మార్గదర్శకంలో క్రియాశీలకంగా పనిచేస్తానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సార్‌లో నోటీసులు వచ్చినవారు
## ఐడెంటి కార్డులతో హాజరు కాగలరు



మోర్తాడ్ బతుకమ్మ: ఎస్ఐఆర్ ఫేస్ 2 లొ నోటీసులు వచ్చిన ప్రతి ఓటరు బి ఎల్ ఓ ముందు ఎన్నికల కమిషన్ సూచించిన ఏదో ఒక ఐడెంటిటీ కార్డుతో హాజరయ్యే విధంగా బీ ఎల్ వో, సూపర్వైజర్ లు బాధ్యత తీసుకొని పని చేయాలని యస్. ఐ. ఆర్ ఇంచార్జ్ ఉట్ల వరప్రసాద్ అన్నారు. ఆదివారం మోర్తాడు మండల కేంద్రంలోని ఆర్ యన్ బీ ఫంక్షన్ హాల్ లో బాల్కొండ నియోజకవర్గ స్థాయి విఎల్ఏ మరియు సూపర్వైజర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓట్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీ ఎల్ ఏ లు సూపర్వైజర్లు, బూత్ లెవల్ ఏజెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



మాక్లూర్, బతుకమ్మ : మాక్లుర్ మండలంలోని మాణిక్ బండార్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి ఆదేశాల అనుసారంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ లబ్ధిదారులైన మంజుల,లావణ్య ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ పది సంవత్సరాల టిఆర్ఎస్ హయాంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేశారని తగిన శాస్తి జరిగిందని వారన్నారు. కాంగ్రెస్ హయాంలో పేద బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని ఇంద్రమ్మ ఇంటిని నిర్మించుకొని ఇంటి జీవితకల నెరవేరినందున కాంగ్రెస్ పార్టీకి వినయ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధ్యక్షుడు సర్పంచుల పురం అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ దయాకర్‌డిసిసి కార్యదర్శి రాజు, విలేజ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ మరియు నాయకులు సికిందర్ పాషా తలారి రాజు డానియల్ బ్యాగరి రవి పోతాజీ పురుషోత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్
## భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వేముల





బాల్కొండ, బతుకమ్మ : మానాలా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ భవనాన్ని పరిశీలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు నెమ్మదిగా సాగుతుండ టంతో పనులను తొందరగా పూర్తి చేయాలనీ అక్కడి నుండి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. ఎమ్మెల్యే వేముల మూడు నెలల్లో మిగిలిన పనులు పూర్తి చేస్తామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. భవన నిర్మాణ పనులు పూర్తి అయితే వేములవాడ లో తాత్కాలిక భావనంలో కొనసాగుతున్న స్కూల్ ఇక్కడి విశాలమైన భవనంలోకి తరలించినట్ల యితే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే మానాల పరిసర ప్రాంతాల గిరిజన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

## 44 ఏళ్ల వయసులో
## 42.19 కి.మీ. ఫుల్ మారథాన్



విధి నిర్వహణతో పాటు శారీరక దారుఢ్యం, ఆరోగ్యం, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ సుధాకర్ దాస రన్నింగ్‌ను తన జీవనశైలిలో భాగంగా చేసుకున్నారు. గతంలో హాఫ్ మారథాన్‌లలో కూడా పాల్గొని విజయవంతంగా పూర్తి చేసిన ఆయన ఈసారి పూర్తి మారథాన్‌లో పాల్గొని 42.19 కి.మీ. లక్ష్యాన్ని చేరుకున్నారు. మారథాన్‌లో చివరి దశలో శారీరక అలసట ఎదురైనప్పటికీ, పట్టుదలతో ముందుకు సాగి ఫినిషింగ్ లైన్‌ను చేరుకున్నారు. 44 సంవత్సరాల వయసులో 42.19 కి.మీ. పూర్తి చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన తెలిపారు. వయసు మన లక్ష్యాలకు అడ్డంకి కాదు. ఆరోగ్యం, క్రమశిక్షణ, నిరంతర సాధన మరియు పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టి వ్యాయామం, రన్నింగ్ వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను జీవనశైలిలో భాగం చేసుకోవాలని సుధాకర్ దాస తెలిపారు. పోలీసు విధులతో పాటు ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇస్తూ?యువతకు, సమాజానికి ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమశిక్షణ, పట్టుదలపై స్ఫూర్తినివ్వాలనే ఉద్దేశంతో తాను రన్నింగ్‌ను కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 42.2 కి.మీ. ఫుల్ మారథాన్ పూర్తి చేయడం తన రన్నింగ్ ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయిగా ఆయన అభివర్ణించారు.

## ప్రజా సమస్యలు నిరంతరం వెలుగులోకి..

జర్నలిస్టులకు మెమెంటోలు,

శాలువాలతో ఘనంగా సన్మానం



మోర్తాడ్, బతుకమ్మ ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ, నిజాన్ని నిర్భయంగా సమాజానికి చేరవేస్తోందని కమ్మర్పల్లి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి హారిక అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి మీడియా వేదికగా కృషి చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ 19 టీవీ ఐదవ వార్షికోత్సవ వేడుకలు కమ్మేపల్లి మండల కేంద్రంలోని శ్రీ హర్ష ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ 19 టీవీ సీఈవో నాగేంద్రస్వామి నేతృత్వంలో ఈ ఛానల్ భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ 19 టీవీ సీఈవో నాగేంద్రస్వామి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ, వార్తలను ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టుల సేవలు ఎంతో విలువైనవన్నారు. ఈ సందర్భంగా సమాజ సేవలో ముందున్న పలువురు జర్నలిస్టులను మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమ్మర్ పల్లీ ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్, జర్నలిస్టులు మామిడి రాజు, సామ్రాట్, అశోక్, అంగులీ మాల, ౧౨9 రాజు భీంగల్, స్థానిక ఎంపీటీసీలు, గ్రామ కమిటీ సభ్యులు, తెలంగాణ 19 టీవీ ప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిర్నాపల్లి గ్రామానికి
## 5 లక్షల రూపాయల మంజూరు..

ప్రొసీడింగ్ పత్రాల అందజేత



ఇందల్వాయి, బతుకమ్మ : సిర్నాపల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కళ్యాణ మండపం నిర్మాణం కొరకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని ఉపసర్పంచ్ సుదర్శన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే భూపతిరెడ్డి గ్రామ కమిటీకి అందించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కళ్యాణ మండపం నిర్మిస్తే ప్రతి ఒక్కరికి ఉపయోగప డుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి వెల్లడించారు. నిరుపేదలు, బహుజనులు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణమండపం వద్ద శుభకార్యాలు నిర్వహించుకోవడానికి ఎంతో ఉపయోగపడు తుందన్నారు. సిర్నాపల్లి తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు కళ్యాణ మండపాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం సిర్నాపల్లి గ్రామస్తులు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిర్నాపల్లి సర్పంచ్ అనిత, సాయి కృష్ణ, ఉప సర్పంచ్ సుదర్శన్, మాజీ ఉపసర్పంచ్ నవీన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్ఐసి గంగాధర్, పంచాయతీ కార్యదర్శి తోపాటు, సింగిల్ విండో వైస్ చైర్మన్ రమేష్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## జామాబాద్ జిల్లా ఎంఐఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా ఎంఐఎస్ (మండల సమన్వయకర్తలు) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, మండల సమన్వయకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన కార్యవర్గం నిర్ణయించింది. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా సిహెచ్. ప్రసాద్, జనరల్ సెక్రెటరీగా మచ్చ నవీన్, ట్రెజరర్‌గా సోమ రాజు ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కే. చిన్న రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎం. శంకర్, నిర్వహణ కార్యదర్శిగా షాబాజ్, సలహాదారుగా ఎబ్నేజెర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంఐఎస్ సభ్యుల సంక్షేమం, హక్కులు , సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.



# బీడీ కార్మికులకు జీవనభృతి 4,016 అందజేయాలి...

## – తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీ యూసీఐ) జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్ డిమాండ్...

మోస్రా, బతుకమ్మ న్యూస్ : మోస్రా మండల కేంద్రంలోని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) ఆధ్వర్యంలో ఆదివారం బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి. మల్లేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా కటాఫ్ డేట్ ను తొలగించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే జీవన భృతిని 4,016 రూపాయల కాడికి ఇస్తానని, ప్రస్తుతం 2,016 రూపాయలు పొందుతున్న వారికి కూడా పెంచి 4,016 చొప్పున ఇస్తానని వాగ్దానం చేసి మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇవ్వకుండా బీడీ కార్మికులకు మోసం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. అలాగే పంద్రాగస్టు నుండి తెలంగాణలో కొత్తగా 2 లక్షల 50 వేలు పింఛన్లను ఇస్తామని ప్రకటనలు చేసి ఇప్పుడు



దరఖాస్తులు మాత్రమే స్వీకరిస్తున్నామని పింఛన్ల కోసము అప్లై చేసుకోవాలని చెప్పడం జరుగుతుందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్లికేషన్ ఫారం లో వితంతు, ఒంటరి మహిళలు,గీతా కార్మికులు, చేనేత కార్మికులు,ఫైలేరియా, డయాలసిస్, అంగవైకల్యము తదితర ఏడు రకాల కేటగిరిల వారికి మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారని, దానిలో బీడీ కార్మికులకు చేర్చకపోవడం పెద్ద మోసం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మోసాన్ని బీడీ కార్మికులు సహించరని గతంలో కూడా కేసీఆర్ ఇదే విధంగా బీడీ కార్మికులకు మోసం చేస్తే అప్పుడు జరిగిన ఎన్నికల్లో ఓడించి ఆయనను ఫామ్ హౌస్ కే పరిమితం చేశారు. రేవంత్ రెడ్డి కూడా బీడీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అందరికీ 4016 రూపాయలు పింఛన్లను ఇవ్వనట్లయితే కేసీఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని బి. మల్లేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బీడీ కార్మికులు కళ్యాణి, లక్ష్మి, జ్యోతి, గంగమణి, సునంద, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి

## నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నగరంలో అనేక ప్రజా సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ దీకొండ యాదిగిరి అన్నారు. నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆకుల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు నగర ప్రముఖులు పాల్గొని సమస్యల గురించి చర్చించారు అందులో ప్రముఖంగా మాస్టర్ ప్లాన్ గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉందని, నగర ప్రజలు మాస్టర్ ప్లాన్ లో లోపాలను, అభ్యంతరాలను, మార్పులను, ప్రతిపాదించారని వాటిని పరిష్కరించిన తర్వాతనే మాస్టర్ ప్లాన్ను అమలు చేయాలని వారు కోరారు. నిజామాబాద్ లోని మాధవ నగరం, అర్సపల్లి వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, నిజామాబాదులోని బస్టాండ్ అధ్వానంగా తయారైందని గుంతలతో, ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని, కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ఉందని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనేక డివిజన్లలోని రోడ్లు కనీసం నడవడానికి కూడా అవకాశం లేకుండా ఉన్నాయని, మురికి నీరుతో కాలవల్లో నిలువ ఉండటం మూలాన దోమల బెడద తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సానిటరీ వ్యవస్థ ను ప్రక్షాళన చేయాలని వారు కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు కోట్లు ఖర్చు పెట్టారు కానీ ఫలితం మాత్రం శూన్యమని అన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ ప్లేస్ లు లేక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వారన్నారు. పార్కుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని, వాటికోసం కేటాయించిన స్థలాలు కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలోప్రధాన కార్యదర్శి కే. రామ్మోహన్రావు అభివృద్ధి కమిటీ నాయకులు షేక్ హుస్సేన్, డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, బాస రాజేశ్వర్, ఈవియల్ నారాయణ, నారాయణ రెడ్డి, కరిపే రవీందర్, కృష్ణారావు, రాములు, సత్యానందం,భూపతిరావు, హనుమాన్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ రెసిసెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

## విజయం సాధించిన సాయ గౌడ్ ప్యానల్

నిజామాబాద్ సిటి, బతుకమ్మ : న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ రెసిసెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు జరిగాయి. ఎన్నికల్లో సాయ గౌడ్ ప్యానల్ విజయం సాధించింది. అనంతరం ఐదు గంటలకు విడుదలైన ఎన్నికల ఫలితాలలో అధ్యక్షుడిగా బండి సాయ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా గజ్జెటి వెంకట నరసయ్య,కోశాధికారిగా మోత్కూర్ రవి గౌడ్, ఉపాధ్యక్షుడిగా సునీల్ జాదవ్,సహాయ కార్యదర్శిగా ఆలంపూర్ వినోద్ కుమార్ లు గెలిచినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బండి సాయ గౌడ్ ప్యానల్ సభ్యులు మాట్లాడుతూ కాలనీలో ఇచ్చిన మాట ప్రకారంగా కాలనీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న పండగలను ఘనంగా నిర్వహిస్తామని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను కాలనివాసులు ఘనంగా సన్మానించారు.



# లోక్ షహీర్ అన్న బహు సాటే విగ్రహం ఆవిష్కరణ

## ఘనంగా అన్న బహుసాటే జయంతి వేడుకలు



జుక్కల్, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం టాక్లి గ్రామంలో మహనీయులు అన్న బహుసాటే 160వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న బహుసాటే గ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు.కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్న బహుసాటే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.అన్న బహుసాటే ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని, సమానత్వం, సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సౌదగర్ గంగారాం,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 1న నందిపేట్ లో జిల్లాస్థాయి యోగాసన పోటీలు

## యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐశ్వర్య కాలే



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : యోగా అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నందిపేట్ లోని ఉజ్వల హైస్కూల్లో 17వ నిజామాబాద్ జిల్లా స్థాయి యోగాసన పోటీలను నిర్వహిస్తున్నట్టు యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐశ్వర్య కాలే తెలిపారు. ఈ పోటీలు 8 సంవత్సరాల నుండి 80 సంవత్సరాల మధ్య వయస్కులకు వివిధ కేటగిరీల వారీగా బాల బాలికలు, స్త్రీ పురుషులు విడివిడిగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ముందుగా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పోటీలకు వచ్చేటప్పుడు తమ వెంబడి ఆధార్ కార్డు, రిజిస్ట్రేషన్ కాపీ, మూడు ఫాస్ పోర్టు సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు సెప్టెంబర్ 12, 13 న జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన మరింత సమాచారం కోసం ప్రెసిడెంట్ ఐశ్వర్య కాళె సెల్ 8106420241, ప్రెసిడెంట్ టీ.వీ ప్రవీణ్ నాయుడు, సెక్రటరీ గంగాధర్ 8074982200 నంబర్లకి సంప్రదించాలన్నారు.

# ఒకే మహిళతో ఇద్దరు వ్యక్తులు వివాహేతర సంబంధం

## లవర్ కోసం ఇద్దరు ప్రియుళ్ల మధ్య వార్

## కారుతో ఢీకొట్టి ఒకరి హత్య,

## ప్రతీకారంగా మరొకరి ఇంటికి నిప్పు

భద్రాది కొత్తగూడెం, బతుకమ్మ : వివాహేతర సంబంధం నేపథ్యంలో తలెత్తిన కక్షలు రక్తపాతానికి దారితీశాయి. ఒకే మహిళతో ఇద్దరు వ్యక్తులు చనువుగా ఉండటమే వారి మధ్య ప్రాణాంతక శత్రుత్వానికి కారణమైంది. ఈ దారుణ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, ప్రతికారంగా మరొకరి ఇంటిని ప్రత్యర్థులు దహనం చేసిన ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం జింకలగూడెం గ్రామానికి చెందిన మౌలానా (42),ఇస్మాయిల్ అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నారు. ఈ విషయమై కొంతకాలంగా ఇద్దరి మధ్య మనస్పర్ధలు తలెత్తాయి. ఒకే మహిళతో ఇద్దరూ చనువుగా ఉండటాన్ని జీర్ణించుకోలేక పోయిన ఇస్మాయిల్ , మౌలానాపై తీవ్ర కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా అతడిని అడ్డు తొలగించుకోవాలని పథకం పన్నాడు.పథకం ప్రకారం ప్రయాణంలో ఉన్న మౌలానాను టార్గెట్ చేసిన ఇస్మాయిల్.. తన కారుతో బలంగా ఢీకొట్టాడు. ఈ ఘోర ప్రమాదంలో మౌలానా తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు మౌలానాకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి ఇలా హత్యకు గురికావడంతో వారి కుటుంబంలో విషాదం అలుముకుంది.

### ప్రతికారంతో రగిలిపోయిన కుటుంబం..

తమ వాడిని పొట్టనబెట్టుకున్నాడనే ఆగ్రహంతో మౌలానా కుటుంబ సభ్యులు, బంధువులు రగిలిపోయారు. ఇస్మాయిల్ అరాచకానికి ప్రతీకారంగా అతడి ఇంటికి వెళ్లి నిప్పంటించారు. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, ఈ హత్య, అల్లర్ల ఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

# సెప్టెంబర్ 1న నందిపేట్ లో జిల్లాస్థాయి యోగాసన పోటీలు

## యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐశ్వర్య కాలే

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : యోగా అసోసియేషన్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నందిపేట్ లోని ఉజ్వల హైస్కూల్లో 17వ నిజామాబాద్ జిల్లా స్థాయి యోగాసన పోటీలను నిర్వహిస్తున్నట్టు యోగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఐశ్వర్య కాలే తెలిపారు. ఈ పోటీలు 8 సంవత్సరాల నుండి 80 సంవత్సరాల మధ్య వయస్కులకు వివిధ కేటగిరీల వారీగా బాల బాలికలు, స్త్రీ పురుషులు విడివిడిగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ముందుగా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పోటీలకు వచ్చేటప్పుడు తమ వెంబడి ఆధార్ కార్డు, రిజిస్ట్రేషన్ కాపీ, మూడు ఫాస్ పోర్టు సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు సెప్టెంబర్ 12, 13 న జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన మరింత సమాచారం కోసం ప్రెసిడెంట్ ఐశ్వర్య కాళె సెల్ 8106420241, ప్రెసిడెంట్ టీ.వీ ప్రవీణ్ నాయుడు, సెక్రటరీ గంగాధర్ 8074982200 నంబర్లకి సంప్రదించాలన్నారు.

# గన్యా నాయక్ తండాలో ఉచిత ఆరోగ్య శిభిరం



జక్రాన్ పల్లి, బతుకమ్మ : జక్రాన్ పల్లి మండలోని గన్యా నాయక్ తండాలో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించారు. డాక్టర్ ఆజ్మీర ప్రకాష్, డాక్టర్ అజ్మీర శైలజ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు దూరిబాయి, బిక్యానాయక్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన శిబిరంలో లక్ష్మీశైలజ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్, నిజామాబాద్ ప్రముఖ వైద్యులైన డాక్టర్ శైలజ స్త్రీ రోగ నిపుణురాలు, కళ్యాణి, చంద్రమోహన్, హృదయ నిపుణులు కూరుపాటి కార్తీక్, కళ్యాణ్,ఊపిరి తిత్తుల నిపుణులు రాజేశ్వర్, వైష్ణవి అతిర,ప్రభుత్వ మెడికల్ కాలేజీ సహాయక ప్రొఫెసర్ సుజాత తదితరులు పాల్గొన్నారు. రోగులకు ఉచితంగా మందులు అంధజేశారు. డా.అజ్మీర ప్రకాష్ పుట్టిన ఊరికి ఉపకారంలో భాగంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ప్రముఖ డాక్టర్ల బృందంతో మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. గ్రామానికి రూ.2,30,000 "వైకుంఠ రతాన్ని " చేయించి ఇచ్చారని పైగా ఊర్లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సంవత్సర ఉచితంగా దుస్తులు, పెన్నులు, బుక్స్ పంపిణి చేస్తున్నారని పైగా ఒకే కుటుంబంలో అందరూ డాక్టర్లేనని చెందర్ నాయక్, శంకర్ నాయక్ వివరించారు.డా. ప్రకాష్ హైదరాబాద్ లో సూరారం లో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి లో హృదయ రోగుల సీనియర్ కన్సల్టెంట్ 2010 లో చేరి ఇప్పటి వరకు 12,000 కంటే ఎక్కువ ఓపెన్ హార్ట్, సర్జరీల తో పాటు గుండె (హార్ట్) లో స్టంట్స్ వేయడంతో ఎందరో మందికి ప్రాణాలు కాపాడిన "వైద్య నారాయనో హరి" అంటూ మా తాండ లో పుట్టిన "దేవుడని" చెప్పుకుంటారు.